# హాత్ సే హాత్ జోడోకు కన్వినర్ల నియామకం

## -డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి30 ప్రభాతవార్త:**
ఏఐసీసీ, పీసీసీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి మెదక్ నియోజకవర్గంలో ఒక్క బ్లాక్‌కు ఇద్దరేసి కన్వినర్లను నియమించడం జరిగిందని మెదక్ డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. రామాయంపేట బ్లాక్‌కు సంబంధించి కొల్కనూరి శ్రీమాన్‌రెడినడ, పంజా మహేందర్‌లను, అలాగే మెదక్ బ్లాక్‌కు మామిళ్ల ఆంజనేయులు, పబ్బతి ప్రభాకర్‌రెడ్డిలను నియమించినట్లు తెలిపారు. ప్రతి బ్లాక్‌లో ఉన్న బ్లాక్ అధ్యక్షుడిని అలాగే ఆయా మండల, పట్టణ అధ్యక్షులతో సమన్వయం చేసుకొని కన్వినర్లు పూర్తిస్థాయిలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక

**మిరుదొడ్డి, జనవరి 30, ప్రభాతవార్త :** ఉమ్మడి మెదక్ జిల్లా బాల్‌బ్యాడి మ్మంటన్ అసోసియేషన్ అధ్వర్యంలో అండర్-15 సబ్ జూనియర్ బాల బాలికల జిల్లా జట్లను సంకల్ప్ వెల్లెర్ అసోసియేషన్ మైదానంలో ఎంపిక చేసినట్లు ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడి మ్మంటన్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపిటిసి జి.బైరయ్య తెలిపారు. బాలుర జట్టుకు వేముల సిద్దాం, ఎర్రమైన సిద్దార్థ, అందే రిశిక్, మద్దెల ప్రణయ్, భరత్‌రాజ్, భార్గవ్, కృష్ణసాయి, చైతన్య, నవీన్ , హర్షిత్ లు ఎంపికయ్యారని తెలిపారు. బాలికల జట్టులో బి.రాధిక(ఓల్డ్‌ఎంఐజి), మధులిక (పెద్దగొ ట్టిముక్ల), మనీషా, గాయత్రి, శ్రీలక్ష్మీ, నిఖితఅక్షయ, సిమ్రాన్, శ్రుతి, శ్రీనిధి లు ఎంపికైనట్లు తెలిపారు. జట్లు ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు నిజామాబాద్ జిల్లా అర్మూర్ మానస హైస్కూల్‌లో జరిగే 41వ రాష్ట్ర స్థాయి (అండర్-15 సబ్ జూనియర్)బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో మెదక్ జిల్ల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రావు, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి, పాషా, శరణప్ప, గోపాల్‌రావు, సీనియర్ క్రీడాకారులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ ఎడిఈకి వినతి పత్రం సమర్పిస్తున్న రైతులు

## 18 గంటలు విద్యుత్ సరఫరా చేయాలి

**సదాశివపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడ లేని విధంగా 24గంటలు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా ఇస్తున్నామని గొప్పలు చెప్పుకొనే ప్రభుత్వం కోత విధించిందని సదాశివపేట, కొండాపూర్ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా వ్యవసా యానికి విద్యుత్ సరఫరా పగలు 6గంటలు, రాత్రి 6గంటలు ఇవ్వడం జరుగుతున్నది ఆరుతడి పంటలు,కూరగాయలు, గోధుమ, జోన్న, నూనెగింజ పంటలకు రైతు ఉండి పారించుకోవాల్సి ఉంటుంది. రాత్రి విద్యుత్ వల్ల 2014 నాటి కంటి ముందు కాలం గుర్తుకు వస్తుందన్నారు. రాత్రి సమయంలో విషపురుగులు, కరెంట్ ఆపాయంతో రైతులు మృతి చెందే వారు కావున రైతులు భయంతో ఆందోళనకు గురి అవుతున్నారు. కోత ఎత్తివేసి పగలు 12గం టలు, రాత్రికి 6గంటలు మొత్తం 18గంటలు విద్యుత్ సరఫరా వ్యవసాయానికి అందించాలని సోమవారం విద్యుత్ ఎడి ఈకి రైతులు వినతి పత్రం సమర్పించారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

**బెజ్జంకి, జనవరి 30, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని బాలికల పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డి.ముజామిల్‌ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు, మహిళ సంఘాలు కంటి వెలుగులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. కంటి పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి వెంటనే ఉచితంగా కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం మండల పరిధిలోని గుండారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మన ఊరు మన బడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, సర్పంచ్ ద్యావనపల్లి మంజుల,ఎంపిడిఓ దమ్మని రాము, వైద్యాధికారి వినోద్ బాబ్జి, కో-అప్షన్ సభ్యులు మహిపాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాల పరిశీలన



కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న అదనపు ప్రతిమా సింగ్

**చిన్నశంకరంపేట,జనవరి 30, ప్రభాతవార్త:**
కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగ చేసుకోవాలని జిల్లా అదనపు పాలనాధికారి ప్రతిమా సింగ్ అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆమె పరిశీలించారు.కంటి వెలుగు పరిక్షలు ఎలా జరుగుతున్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందత్వం నివారనే లక్ష్యంగా రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, గ్రామస్తులకు అధికారులు అవగాహన కల్పించి కంటి పరిక్షా కేంద్రానికి తిసుకురావాలని అన్నారు. అవసరమైన చికిత్స ను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమె వెంట మండల వైద్యాదికారి సాయి సిందు, ఎంపీడీవో ప్రవిణ్, తదితరులున్నారు.

## గడ్డపోతారం ఇండస్ట్రీపై పిసిబి అధికారులకు గ్రామస్తులు ఫిర్యాదు

**పటాన్‌చెరు, జనవరి 30, ప్రభాతవార్త:** గడ్డపోతారం చెట్ల పోతారం అయ్యమ్మ చెరువుపై భాగంలో ఉన్నటువంటి ఇండస్ట్రీ కంపెనీల నుండి విపరీమైన స్మెల్ దుమ్ము వచ్చే గ్రామంలో ఉన్నటువంటి ఇళ్లల్లో రాత్రి అనక పగటనకా ప్రతిరోజు విపరీతమైన దుమ్ము దూళి ఇండ్లపై ఇండ్లలో నిండిపోతున్నది. వాసన గోరాతి ఘోరంగా వస్తుందనే విషయానానఇన నారబోయిన శ్రీనివాస్ ఉన్యాల సత్యనారాయణ పిసిబి ఈఈ కుమార్ పటాక్ తెలియజేయగా ఆయ వెంటనే ఏఈ రవికుమార్ పంపిందినారు. వారు వచ్చి కొన్ని కంపెనీలలోకి వెళ్లి పరిశీలించారు. మీరు చెప్పినటువంటి విషయాలు వాస్తవాలు అని చెప్పుతూ కంపెనీలో ఉన్నటువంటి సమస్యపై గ్రామంలో ఉన్నటువంటి సమస్యలపై మాపై అధికారి ఈఈ తెలియజేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పిసిబి అధికారులకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

# గజ్వేల్‌లో అభివృద్ధి పనులు భేష్

## ఎన్‌డిఏ బృందం అధికారులు

**గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త):**
నేషనల్ సెక్యూరిటీ అండ్ స్ట్రెటజిక్ స్టడీస్ అంశంపై పరిశీలించడానికి సోమవారం గజ్వేల్ పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ కార్యాలయానికి న్యూఢిల్లీకి చెందిన ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జి ప్రియాంకబర్త్ ఆధ్వర్యంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధికారులు విచ్చేశారు. వారికి సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఘనస్వాగతం పలికారు. ఐఓసి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాలైన మిషన్ భగీరథ ఇంటింటికి త్రాగునీరు సరఫరా, తెలంగాణకు హరితహారం, కంటి వెలుగు కార్యక్రమం గురించి వారికి సంక్షిప్తంగా వివరించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను నివారించడం మరియు ఫ్లోరైడ్‌తో కూడిన నీటిని తాగడం వల్ల నల్గొండ జిల్లాలోని మూడు, నాలుగు మండలాల్లో ప్రజలు అంగ వికలాంగులు అవుతున్నందున సిఎం కెసిఆర్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలందరికీ శుద్ధమైన త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో గోదావరి, కృష్ణ జలాలను శుద్ధి చేసి గ్రామాల్లో, పట్టణాల్లో ఇంటింటికి నల్లా నీరు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో, అన్ని పట్టణాల్లో త్రాగునీటి సౌకర్యం కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు.

### గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సందర్శించిన ఎన్‌డిఏ బృందం



ఎడ్యుకేషన్ హబ్ వద్ద ఎన్‌డిఏ అధికారుల బృందం

గజ్వేల్ పట్టణంలో అన్ని హంగులతో సిఎం కెసిఆర్ నిర్మించిన సమీకృత కూరగాయల మార్కెట్‌ను ఎన్‌డిఏ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ వారికి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ విశిష్టతను తెలియజేశారు. అలాగే పట్టణంలోని ఎడ్యుకేషన్ హబ్‌ను సందర్శించగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డిలు ఎడ్యుకేషన్‌హబ్ గురించి వివరించారు. అక్కడి నుండి కోమటిబండ మిషన్ భగీరథ గ్రిడ్‌ను సందర్శించగా మిషన్ భగీరథ ఎస్ఈ చారి మిషన్ భగీరథ శుద్ధమైన త్రాగునీరు ఇంటింటికి సరఫరాలో గ్రిడ్ ప్రాధాన్యతను వివరించారు. మిషన్ భగీరథ పథకం అద్భుతమైనదని ప్రశంసించి ఎస్ఈ చారికి ఎన్‌డిఏ అధికారులు మెమెంటో బహూకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మల్లన్నసాగర్ పరిశీలన

**తొగుట, జనవరి 30, ప్రభాతవార్త:**
తొగుట మండల పరిధిలోని శ్రీ కొమురవెల్లి మల్లన్న సాగర్‌ను ఫ్యాకల్టీ ఇంచార్జ్ ప్రియాంక్ భర్త్ నేతృత్వంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధికారులు సోమవారం సందర్శించారు. గడ ప్రత్యేక అధికారి ముత్యంరెడ్డి మల్లన్న సాగర్ ఇఇ వెంకటేశ్వర్లు, డీఈ శ్రీనివాస్‌లు మల్లన్నసాగర్ ఎత్తిపోతల పథకం పని తీరును వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకమని వివరించారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం తీరును అసక్తిగా విన్న ఎన్డీఏ అధికారులు పంప్ హౌస్ అండర్ టర్నల్‌లోకి బస్సు,ఇతర వాహనాల ద్వారా ప్రయాణించి ఇంజనీరింగ్ టెక్నాలజీని చూసి ఇంత పెద్ద ప్రాజెక్టును చూడడం ఇదే మొదటి సారి అని ఈ ప్రాజెక్టును నిర్మించిన ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందించారు.



మల్లన్నసాగర్ పంపు హౌస్‌ను పరిశీలిస్తున్న ఎన్‌డిఏ అధికారులు





గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దొడ్ల వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్

## కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**మున్సిపల్ చైర్మన్ : కడవెర్గు మంజులరాజనర్సు**

**సిద్దిపేట రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్సలు అందించి అంధత్వాని పూర్తిగా నివారించడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. పట్టణ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు మంత్రి హరీష్‌రావు స్వగృహంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని అమె సోమవారం కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కంటి వెలుగు శిబిరంలో 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే కంటి అద్దాలు అవసరం ఉంటే ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు.వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ రవీందర్‌రెడ్డి, మాజీ చైర్మన్ రాజనర్సు, వార్డు నాయకులు రాచబోయిన యాదగిరి, పబ్బోజు ద యాకర్‌చారి, పల్లె చంద్రశేఖర్‌గౌడ్, లక్ష్మీరాజం, లింగంగౌడ్, అశోక్‌కుమార్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వనిత, అంగన్‌వాడీ టీచర్ వనిత, అర్పీ లావణ్య, జవాన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత గాంధీ అడుగుజాడల్లో నడవాలి

## టిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్

**సదాశివపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోరం అధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్బంగా పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ సత్యం, అహింసా అనే సిద్దాంతాలతో సహయ నిరాకరణ, సత్యగ్రహం అనే ఆయుధాలుగా మలుచుకొని బ్రిటిష్ సామ్రాజాన్ని గడగడలా డించిన గొప్ప ధైర్యశాలి మహాత్మాగాంధీ అని ప్రతి వ్యక్తికి కూడు, గూడు, గుడ్డ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టుగా భావించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, యువతే దేశ సంపద అని ఆమన భావించారన్నారు. కాని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చటి గ్రామాలను బోల్టు షాపులతో నింపి గ్రామ యువతను తప్పుడు మార్గంలో నడిచే విధంగా ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జగత్‌కృష్ణ, జిల్లా మీడియా సెల్ ఇం చార్జి వీరేష్, సతీష్, మల్లేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
రాబోయే రోజుల్లో దేశంలో రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కో సం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని డీసీసీ అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం గాంధీ వర్ధంతి సం దర్భంగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా అయన మా ట్లాడుతూ దేశ ప్రయోజనాల కోసం రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర విజయవంతంగా ముగిసిందన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ యాత్రకు ప్రజలు నీరాజనాలు పలికారని తెలిపారు. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చితీరుతుందన్నారు. కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో రెండు మార్లు అధికా రంలోకి వచ్చిన బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని అధికా రంలోకి తేవడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మహేందర్ రావు, బొమ్మల యాదగిరి, ఎం.డి.ఇమామ్ (అత్తు), లక్ష్మీ, డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, శ్రీను, గణేష్, తిరుపతి, బిక్షపతి, రాములు, శంకర్, మాజార్ మాలిక్, సయ్యద్ అతీ క్, నాగరాజు, అజ్జుయాదవ్, తిరుపతిరెడ్డి, ఫయాజ్, మ ధు, మున్నా, పద్మ, స్వప్న, రజిత, రాములు, అంజయ్య, కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలి : అదనపు కలెక్టర్

**మెదక్ అర్బన్, జనవరి30 ప్రభాతవార్త:**
దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యజించి పోరాడి అసువులు బాసిన ఎందరో మహానుభావుల పుణ్యఫలంగా మనం ఈనాడు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగుతున్నామని, ఈ సందర్భంగా వారి చిరస్మరణీయమైన సేవలు స్మరించుకొని వారి ఆశలు, ఆశయాలకనుగుణంగా ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ రమేష్ పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ సహాయ నిరాకరణ, సత్యాగ్రహమనే ఆయుధాలతో అహింసా మార్గంలో స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన యోధుడు మహాత్మా గాంధీ అని, ఆయన వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల సేవలు, త్యాగాలను స్మరించుకొని రెండు నిమిషాలు మౌనం పాటించుటకు ప్రతి ఏటా ఈ రోజు సంస్మరణ దినోత్సవాన్ని దేశమంతటా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆ మహనీయుల ఆత్మశాంతికై అధికారులతో సహా ఉద్యోగలందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.



మౌనం పాటిస్తున్న అదనపు కలెక్టర్ రమేష్, ఇతర అధికారులు

# కేంద్ర పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## కార్యకర్తలకు మాజీ మేయర్ కార్తీకరెడ్డి సూచన

**చిన్నశంకరంపేట,జనవరి 30, ప్రభాతవార్త:**
బిజెపిని అన్ని వర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని, పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని, భాగ్యనగరం మాజీ మేయర్ కార్తీక రెడ్డి అన్నారు. సోమవారం చిన్నశంకరంపేట పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తిసుకెళ్లాలని తెలిపారు. బూత్ స్థాయిలో సక్రమంగా పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో గెలుపు సాధ్యం అవుతుందన్నారు. ఎన్నికల వేళ ఎలా పనిచేయాలి, ప్రజా సమస్యలపై ఎలా పోరాడాలో కార్యకర్తలకు ఆమె దిశానిర్దెశం చేశారు. ప్రతి కార్యకర్త నియోజక వర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని, శక్తి కేంద్రం సమావేశాన్ని నిర్వహించి మండలంలోని సమస్యలపై చర్చించి ప్రభుత్వాన్ని నిలదీయాలని తెలిపారు. బిజెపి పార్టీ కార్యకర్తలు పార్టీకి, సామాన్య ప్రజలకు మద్య విశ్వాసం నింపే వారధిగా ఉండాలని సూచించారు. కల్వకుంట్ల కుటుంబానికి రాష్ట్రంలో నిధులు, నియమకాలు, నీళ్ల అనే డైలాగ్‌తో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో గుణపాఠం చెబుతారని అన్నారు. రాష్ట్రంలో నిత్యం రైతు ఆత్మహత్యలుంటే ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు ఆత్మహత్యలు లేవు అని అనడం సిగ్గు చేటన్నారు. భారాసాలో మహిళా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉన్నప్పటికి గవర్నర్‌తో విబేదాలు పెట్టుకోవడం దారుణం అని అన్నారు. తాను రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ సునితా లక్ష్మారెడ్డిని కలువడానికి వెళితే కనీసం సమయం ఇవ్వలేదని, ఆమె పనిచేస్తుంది కేవలం కల్వకుంట్ల కుటుంబం కోసమే అని ఎద్దేవా చేశారు. రైతు బందును వేల ఎకరాలు ఉన్న మీ నాయకులు, కుటుంబ సభ్యుల కోసం ప్రవేశపెట్టారని ఆరోపించారు. బిజెపి నాయకులు ఐక్యంగా ఉండాలని, భారాస పార్టీని గద్దెదించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలకు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జనార్దన్‌రెడ్డి, గోపి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య, జిల్లా పార్లమెంటరి కన్వీనర్ రామ్మోహన్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి నందారెడ్డి, రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్, మండల అధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా నాయకులు సుధాకర్, విజయ్, నరేష్, ప్రకాష్, నాయకులు సురేష్ గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, రాచర్ల అశోక్, నరెందర్‌రెడ్డి మరియు జిల్లా నాయకులు, అన్ని మండలాల అధ్యక్షులు, అన్ని కమిటిల నాయకులు పాల్గొన్నారు.




చిన్నశంకరంపేటలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న కార్తీకరెడ్డి

# జిన్నారంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి

**పటాన్‌చెరు, జనవరి 30, ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ మండల పరిషత్ కార్యాలయంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన జాతిపిత మహాత్మాగాంధీ జీ సేవలు మరువలేమని, ఈ రోజు మనం స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామంటే దానికి మూల కారణం మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఆయన చేసిన సత్యాగ్రహం అహింస సిద్ధాంతాలతో సహాయ నిరాకరణ ఉద్యమాలతో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పతనం చేసిన మహా నీయుడు గాంధీజీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్ల ఉపసర్పంచ్ జింకల రవి, కొన్నింటి మహేష్,ర విజయ భాస్కర్‌రెడ్డి, సాయిలు, సురేష్, ప్రవీణ్ చారి, సుధకార్, మోహన్, మల్లేష్ కార్యాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం




గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మండల, పట్టణ ఆర్యవైశ్యులు

## మహాత్మాగాంధీకి ఘన నివాళులు

**పెద్దశంకరంపేట, జనవరి 30 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని ఆర్యవైశ్య సంఘం యూత్ మండల అధ్యక్షులు బొద్ద ప్రకాశం, దాదిగారి గంగాధర్, కందుకూరి రవీందర్ అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రవీందర్, అనిల్, మల్లేశం, శేఖర్, భాను, సిద్దు తదితరులు ఉన్నారు.

**నర్సాపూర్‌లో...**


గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

**నర్సాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:** గాంధీ జయంతిని పురస్కరించు కొని నర్సాపూర్‌లో సోమవారం ఆర్యవైశ్య సంఘం అధ్వర్యంలో గాందీ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గుప్త గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి జొన్నాడ మల్లేషంగుప్త, కోశాధికారి హరీస్‌గుప్త, నాయకులు నోముల పాండురంగం గుప్త, చంద్రశేఖర్, వెంకటేష్, విఠల్, ప్రభాకర్, నవీన్ ,హరీష్, కృష్ణ, ప్రసాద్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భగళాముఖి అమ్మవారి ఊరేగింపు


భగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**మెదక్, జనవరి 30 ప్రభాతవార్త:** శివ్వంపేటలో నూతనంగా నిర్మించిన శ్రీ భగళాముఖి శక్తిపీఠం (బాలాలయం)లో ఫిబ్రవరి 8, 9, 10వ తేదీలలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు జరుగనున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆళ్లగడ్డ పట్టణంలో తయారు చేయించిన భగళాముఖి అమ్మవారి విగ్రహం సోమవారం శివ్వంపేటకు చేరుకుంది. ఈ సందర్భంగా నర్సాపూర్–తూప్రాన్ ప్రధాన రహదారిపై ప్రత్యేక పూజలు నిర్వహించి శక్తిపీఠం ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, ట్రస్టుసభ్యులు పబ్బా మహేష్‌గుప్త, హైకోర్టు న్యాయవాది శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శక్తిపీఠం దేవాలయం వరకు వేద మంత్రోచ్చరణల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బా రమేష్‌గుప్త, స్వరూప దంపతులు, స్థానిక సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు భాసంపల్లి రామాగౌడ్, వంజరి కొండల్, గౌరీశంకర్, భాసంపల్లి కృష్ణాగౌడ్, షేక్ అలీ, అశోక్ పాల్గొన్నారు.

## మైనార్టీ రుణాల యూనిట్‌లను పెంచాలి

**మున్సిపల్ చైర్మన్‌కు మైనార్టీ యువకుల వినతి**

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 30, ప్రభాతవార్త**


మున్సిపల్ చైర్మెన్‌కు వినతి పత్రాన్నిఅందజేస్తున్న మైనార్టీ యువకులు

రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలో మైనార్టీ వెల్ఫేర్ శాఖనుండి వచ్చే రుణాల యూనిట్‌లు పెంచాలని మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ యూత్ సభ్యులు మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, మున్సిపల్ కమి షనర్ యాదగిరిలకు వినతిపత్రాన్ని సమర్పించారు. సోమవారం వారంతా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించిన అనంతరం మాట్లాడుతూ పట్టణానికి కేవలం రెండు యూనిట్లు మాత్రమే మంజూరి అయ్యాయని, కానీ పట్టణంలో 20 వేల జనాభా గలదని, అందుకు 20 యూనిట్లు మంజూరి చేయాలని వారు కోరారు. అంతేకాకుండా తమ ద్వారా మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దృష్టికి ఇట్టి విషయానిన తీసుకెళ్లి మైనార్టీ రుణాల యూనిట్‌లు మంజూరి చేయించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు, నాయకులు, మైనార్టీ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా అజ్మత్

**నర్సాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నర్సాపూర్ పట్టణానికి చెందిన అజ్మత్ నియామకం అయ్యారు. సోమవారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సాపూర్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా అజ్మత్ నియమిస్తు అట్టి నియామక పత్రాన్ని మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మఖ్తర్, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ ల చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ లో మైనార్టీలను అధికంగా సభ్యత్వాలు తీసుకొని పార్టీ మరింత బలోపేతం చేయాలని వారు సూచించారు. నర్సాపూర్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమించినందులకు కాంగ్రెస్ నాయకులందరికి ఈ సందర్భంగా అజ్మత్ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మైనార్టీ సెల్ కార్యదర్శి హకీం, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హపీజ్, రిజ్వాన్, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు రియాజ్ అలీ, రశీద్, శ్రీశైలంయాదవ్, నర్సింగరావు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.


అజ్మత్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న మఖ్తర్, ఆంజనేయులుగౌడ్

# తెలంగాణ కంటి వెలుగు దేశానికే ఆదర్శం

**సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి**


మాట్లాడుతున్న మదన్‌రెడ్డి

**కౌడిపల్లి, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా ప్రవేశ పెట్టిన కంటి వెలుగు దేశానికే ఆదర్శంగా నిలుస్తుం దని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుము మదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కౌడిపల్లి మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి దలావత్ రాజునాయక్ అధ్యక్షతన కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పేద రోగుల అభ్యున్నతి కోసం సిఎం కెసిఆర్ కంటి వెలుగును ప్రవేశ పెట్టారన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం గా భావించి నేడు రూ. 82 కోట్ల నిధులను బిటి రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేయించి, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. నేటి వరకు అన్ని ఎస్టీ తండాలలో రూ. 138 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం చేయించి, గిరిజన తండాలను ఎంతో ఆకర్షణీయంగా తయారు చేయించినట్లు ఆయన తెలిపారు. ఈజీఎస్ నిధులతో పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులను సర్పంచులు ముందుకొచ్చి పూర్తిచేయాల్సిన గురుతర బాధ్యత ఉందని ఆయన తెలిపారు. మండలానికి సంబంధించి మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరీ కాగా కూకుట్లపల్లి, భుజిరంపేట, దేవులపల్లి తదితర పాఠశాలలో పనులు వేగవంతం గా చేయాలని ఎమ్మెల్యే సర్పంచులకు మౌకిక ఆదే శాలు జారీ చేశారు. అనంతరం సర్వ సభ్య సమా వేశాలకు హాజరైనా సర్పంచులతో వారి గ్రామాల్లో ఏలాంటి సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఏదిఏమైనా కౌడిపల్లి మండల సర్వ సభ్య సమావేశం పూర్తిగా సాదాసిదాగా కొన సాగింది.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు జెడ్పిటీసి కవితామర్‌సింగ్ రాథోడు, జెడ్పి కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ, ఆత్మకమిటీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, కౌడిపల్లి కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ హైమద్, ఎంపిటీసిల ఫోరమ్ అధ్యక్షులు గుంజరి ప్రవీన్ కుమార్, ఎంపిడిఓ శ్రీనివాస్, తహశీల్దార్ కమ లాద్రి, ఎంఈఓ బుచ్చానాయక్, ఆయా శాఖ అధికారులు, ఆయా గ్రామాలకు చెందిన సర్పం చులు, ఎంపిటీసిలు తదితరులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీకి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ప్రజలను ఐక్యం చేయడమే జోడో యాత్ర లక్ష్యం

**-కాంగ్రెస్ నాయకులు కొండన్ సురేందర్‌గౌడ్**

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 30 ప్రభాతవార్త:** ప్రజలను ఐక్యం చేయ డమే భారత్ జోడోయాత్ర లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు కొండన్ సురేందర్ గౌడ్ అన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి రోజున కాశ్మీర్‌లో ముగుస్తున్న సంద ర్భంగా సోమవారం మెదక్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం లో ప్రజల మధ్య ఏర్పడిన ద్వేషాన్ని తొలగించి ప్రజల మధ్య ఐఖ్యత నెల కొల్పాలన్న ఉద్దేశంతో రాహుల్ గాంధీ కన్యాకుమరి నుండి కాశ్మీర్ వరకు 135 రోజులు 4084 కిలో మీటర్ల మేర భారత్ జోడో యాత్ర చేపట్టడం జరిగిం దన్నారు. ఇటువంటియాత్ర దేశ చరిత్రలో ఎవరూ చేపట్టలేదని, ఒక్క రాహుల్ గాంధీతో మాత్రమే సాధ్యమైందన్నారు. యాత్ర ఉద్దేశం ప్రజలకు చేరేలాగా మా కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులుగౌడ్, బ్లాక్ అధ్యక్షులు హఫీజోద్దీన్, కౌన్సిలర్లు రాజలింగం, అవారి శేఖర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, పట్టణ మైనార్టీ అద్యక్షులు అహ్మద్, అశోక్‌రెడ్డి, చంద్రమౌళి, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, పరమేష్, భరత్, ముజాంబిల్ తదితరులు పాల్గొన్నారు.

## జామీను పత్రాలపై ఫోర్జరీలతో గ్రామ పంచాయతీకి సంబంధం లేదు : సర్పంచ్

**మెదక్, జనవరి 30 ప్రభాతవార్త:** పకిటీ జామీను పత్రాలపై ఫోర్జరీ సంతకాలు చెన్నాపూర్ గ్రామ పంచాయితీ నుండి వెలువడుతున్నాయని వస్తున్న కథనాలు అవాస్తవమని, దీనిపై దేనికైనా విచారణకు సిద్ధమని చెన్నాపూర్ సర్పంచి బోళ్ల భారతి భిక్షపతి స్పష్టం చేశారు. సోమవారం సర్పంచి భారతి భిక్షపతి పంచాయితీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఇదే గ్రామానికి చెందిన బోయిని సతీష్ యాదవ్ నకిలీ పత్రాలు తయారు చేయించడమే కాకుండా స్టాంప్‌లు ముద్రణ చేయిస్తూ ఈ బాగోతానికి తెర లేపారని సర్పంచితో పాటు వార్డు సభ్యులు, గ్రామస్తులు తెలపడం జరిగింది. ఇంత వరకు సర్పంచి భారతి లెటర్ ప్యాడ్‌పై ఎవ్వరికి జామీను ఇవ్వలేదని సమాధానమిచ్చారు. కావాలని తమపై బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని, నకిలీ జామీను కేర్ ఆఫ్ చెన్నాపూర్ అంటూ రెండు దినపత్రికల్లో (వార్త కాదు) వచ్చిన కథనాలు పూర్తి అవాస్తవమని సర్పంచి, వార్డు సభ్యులు, గ్రామస్తులు బహిరంగంగానే స్పష్టం చేశారు. గ్రామంలో బహిరంగ చర్చకు నిందితుడు సతీష్‌ను పిలిపిస్తే అవును తానే నకిలీ పత్రాలు తయారుచేయించి ఫోర్జరీలు కూడా తానే చేశానని, ఏం చేస్తారని అందరిముందు ఒప్పుకున్న విషయాన్ని గ్రామస్తులు గుర్తు చేశారు. ఈ విషయంపై శివ్వంపేట ఎస్ఐకి ఫిర్యాదు చేసినా నేటి వరకు పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి ప్రభాకర్‌రెడ్డి, ఎరుకల భిక్షపతి, నార్లగల్ల అంజాగౌడ్, బోళ్ల ఆంజనేయులు, యుద్ధంరెడ్డి, ఎస్. అంతిరెడ్డి, ఎస్. ఆంజనేయులు, డి. యాదగిరి, ఎం. రాజు, ఎస్. శ్రీనివాస్, రాజేందర్‌నాయక్, పాండు నాయక్, మర్కంటి కృష్ణ, ఎరుకలి సాయిలు, మన్నె మల్లేష్, ఇ. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సర్పంచి బోళ్ల బారతి భిక్షపతి, గ్రామస్థులు


జంగరాయిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచి

## జంగరాయిలో కంటి వెలుగు ప్రారంభం

**చిన్నశంకరంపేట, జనవరి 30, ప్రభాతవార్త:** అంధత్వ రహిత తెలంగా ణగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి, సర్పంచి బందెల జ్యోతి ప్రభాకర్‌లు అన్నారు. సోమ వారం మండలపరిధిలోని జంగరాయి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఏ కంటి సమస్య ఉన్నా వైద్యానికి రూపాయి ఖర్చు లేకుండా చేయడం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికి కంటి అద్దాలతో పాటు, మందులను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవిణ్, మండల వైద్యాదికారి సాయి సింధు, నాయకులు గోపాల్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## వరి పంటను పరిశీలించిన ఏడిఏ సురేఖ

**నర్సాపూర్, జనవరి 30.ప్రభాతవార్త:** మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో రైతులు వేసిన వరి పంటపొలాలను సోమవారం నర్సాపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ సురేఖ పరిశీలించారు. ఈ సందర్బం గా వరి పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఏడిఏ సురేఖ మాట్లా డుతూ ఈ మండలంలో ముఖ్యంగా వరి కాండం తొలుచు పురుగు అధికంగా ఉందన్నారు. దీని నివారణకు కార్బో పిరాన్ గుళికలు ఎకరానికి 10 కిలోలు లేదా కాట్రఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు 8 కిలోలు , క్లోరాన్ రాంత్రి నిపోల్ 0.3ఎంఎల్ నీటికి కలిపి పిచికారి చేసినట్లైతే ఈ పురుగును నివారించవచ్చుని సూచించారు. ఆకులు కూడ ఎండి పోతున్నాయి కాబట్టి దాని నివారణకు ఎకరాకు 20 కిలోల యూరియాలో250 గ్రాముల కార్బన్డిజం, మ్యాంకోజబ్ తెగుల మందు కలిపి చల్లడం వల్ల ఈఎండు తెగులు నివారించవచ్చుని తెలిపారు. రైతులు వరి పంటపొలంలో మురుగు నీటిని ఎప్పుడి కప్పుడు తీసివేయాలని అన్నారు పొలం ను ఆర బెడుతూ ఉండటం వల్ల ఈ తెగులు ను తగ్గించుకోవచ్చని ఏడిఏ సురేఖ సూచించారు. ఈకార్యక్రమంలో నర్సా పూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏడిఏ సురేఖ, ఏఓ అనిల్‌కుమార్, గ్రామ రైతు బిక్షపతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో బిజెపి జెండా రెపరెపలాడాలి

**జిహెచ్ఎంసి మాజీ మేయర్ కార్తీకరెడ్డి**

**మెదక్ మున్సిపాలిటి, జనవరి 30, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా గడ్డపై భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడటం ఖాయం అని జిహెచ్ఎంసీ మాజీ మేయర్ కార్తీకరెడ్డి అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలో నిర్వహిం చిన బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మెదక్ జిల్లా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యర్తలను చూస్తుంటే రాబోయే రోజుల్లో నర్సాపూర్, మెదక్‌లో బిజెపి జెండాను ఎగురవేయడం ఖాయం అని, ఆ దిశగా అడుగులు వేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందు జనార్దన్‌రెడ్డి, నల్లాల విజయ్ కుమార్, సురేష్, మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌గౌడ్, మధు, సత్యనారాయణ, దత్తు ప్రకాష్ మరియు మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్తికరెడ్డి


నర్సాపూర్‌లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబించిన మదన్‌రెడ్డి

## కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నర్సాపూర్, జనవరి 30, ప్రభాతవార్త:** కంటి వెలుగు పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిదిలోని 14, 15వ వార్డులో కంటి వెలుగు శిబిరాలను ఆయన ప్రారంబించారు. ఈ సందర్బంగా ప్రజలు కంటి పరీక్షలు చేసుకోగా అవసరమైనవారికి ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని షాధీఖానాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేత్రాలను పరీక్షలు చేసిన తరు వాత అవరమయిన వారికి మందులు, కంటి అద్దాలు ఉచితంగానే ఇవ్వడం తో పాటు ఆపరేషన్‌లు అవసరమైనవారికి ఉచితంగానే చేస్తారని వెల్లడిం చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నహీమొద్దీన్, కౌన్సి లర్ లలితబిక్షపతి, సరితా ఆంజనేయులు, పి.రాంచందర్, నాయకులు నాగేశ్, ఆంజనేయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శివ్వంపేట మండలంలో...**


పెద్దగొట్టిముక్కులలో కంటివెలుగును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**మెదక్, జనవరి 30 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమంలో శివ్వంపేట మండలం అగ్రస్థానం లో నిలవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. స్థానిక సర్పంచి గొల్ల చంద్రకళ శ్రీశైలం, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఎంపీ టీసీ సభ్యులు సులోచన ధర్మారెడ్డిలతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు సాయిసౌమ్య, సంధ్య, చెన్నాపూర్ సర్పంచి బోళ్ల భారతి భిక్షపతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, పరికిబండ సర్పంచి పూల అర్జున్, జిల్లా రైతు సమ న్వయ సమితి డైరెక్టర్ బానోత్‌రవినాయక్, మనోహరాబాద్ వైస్ఎంపీపీ విఠల్, నాయకులు మామిడి నర్సారెడ్డి, వాకిటి వీరారెడ్డి, గుండు కృష్ణ పాల్గొన్నారు.

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, జనవరి 30 ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమం చారిత్రాత్మకమని, దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో కంటివెలుగు వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రారం భించారు. కొల్చారం మండలం కోనాపూర్ గ్రామంలో రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారం భించారు. అనంతరం వైద్య శిబిరంలో పలువురికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం మండల అధ్యక్షులు సంతోష్ రావు ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి వైద్యురాలు హరిత, వైద్య సిబ్బందిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అమ్మద్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్త, బీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షులు సంతోష్‌రావు, సర్పంచి కన్నారం రమేష్, వై. మాందాపూర్ సర్పంచి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెరోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి, రంగంపేట సొసైటీ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ యాబన్నగారి మల్లారెడ్డి, ఎంపీటీసీ ఆరుట్ల ఎల్లయ్య, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం దేవ సుశీల్వ, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హర్షిత, సూపరింటిండెంట్ సుదర్శన్, మాజీ సర్పంచి వెంకటేశం, పంచాయితీ కార్యదర్శి నగేష్ పాల్గొన్నారు.


కంటి పరీక్షల తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


గాయపడిన జింక

## జింకపై ఊరకుక్కల దాడి...

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 30, ప్రభాతవార్త :** అడవిలో నుండి జనారణ్యంలోకి వచ్చిన జింక పిల్లను ఊరకుక్కలు దాడిచేసి గాయ పరిచాయి. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గొలిపర్తి గ్రామ శివారులోకి సోమవారం ఉదయం అడవినుండి తప్పిపోయి వచ్చిన జింక పిల్లను గ్రామంలోని ఊరకుక్కలు తరుముతూ వెళ్లి గాయపరిచాయి. గ్రామ శివారులో పొలాల్లో పనులు చేసుకుంటున్న రైతులు జింకపై దాడి చేస్తున్న దృశ్యాన్ని చూసి ఊరకుక్కల్ని తరిమివేసి జింకను కాపాడారు. తీవ్ర గాయాలైన జింకను వెంటనే అటవీ అధికారులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించారు. ఈ సందర్బంగా గొలిపర్తి రైతులు మాట్లాడుతూ గ్రామంలో ఊర కుక్కల బెడద తీవ్రంగా ఉందని, గతంలో కూడా ఒక పాడి గేదెను కొరికి చంపేశాయని, మనుషులపై కూడా దాడి చేస్తున్నాయని అన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి పెరిగిన ఊరకుక్కల బెడదనుండి కాపాడాలని కోరారు. పెరిగిన ఊరకుక్కలను గ్రామం నుండి ఇతర ప్రాంతాలకు తరలించాలని గ్రామస్థులు కోరారు.

### బిటి రోడ్డుపై కేజీవీల్స్‌తో వెళ్తున్న ట్రాక్టర్ సీజ్


సీజ్ చేసిన ట్రాక్టర్

**కొల్చారం, జనవరి 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ శివారులో బీటీ రోడ్డుపై కేజీవీల్స్‌తో వెళ్తున్న ట్రాక్టర్‌పై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ తెలి పారు. సోమవారం తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో కేజీవీల్స్‌తో వెళ్తున్న కోనాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ను (టీఎస్35 ఈ6944) సీజ్ చేసినట్లు, అలాగే ట్రాక్టర్ యజమాని మంగలి శ్రీనివాస్‌పై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఎవరైనా బీటీ రోడ్డుపై కేజీవీల్స్‌తో ట్రాక్టర్‌ను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేజీవీల్స్ వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి:ఎమ్మెల్యే


లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**నిజాంపేట, జనవరి 30, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలలో దేశంలోనే తెలంగాణ అగ్ర గామిగా ఉందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. నిజాంపేట మండలం నందిగామ, తిప్పన్నగుల్ల గ్రామాలలో కళ్యాణలక్ష్మి చెక్కులను 36 మంది లబ్దిదారులకు సోమవారం ఆమె అంద జేశారు. అనంతరం నిజాంపేటలో పిహెచ్‌సి భవ నానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్బం గా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్బ వించిన తర్వాత దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆద ర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిందని, కంటి వెలుగు కార్యక్రమం ప్రతి గ్రామంలో డాక్టర్లు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించడం గొప్ప విషయమని, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొనియాడారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణలక్ష్మి పథకం ద్వారా నిరుపేదలైన ఆడపిల్లలకు మేనమామగా అండగా నిలిచారని, త్వరలోనే కాళేశ్వరం కాలువ ద్వారా నిజాంపేట మండలానికి రైతుల వ్యవ సాయానికి సాగు చేసేందుకు నీరు అందిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దార్ గంగాప్రసాద్, ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, ఆర్ఐ యూసఫ్, గ్రామ సర్పంచులు లద్ద ప్రీతి, అనూష, అమరసేనారెడ్డి, సొసైటీ చైర్మెన్ బాపురెడ్డి, ఎంపిటీసీలు లహరి, బాల్‌రెడ్డి, సురేష్, కోఆప్షన్ మెంబర్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రగతి ధర్మారంలో ఎమ్మెల్యే పర్యటన...**

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 30, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం ప్రగతి ధర్మారంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సోమవారం పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న పలు పను లను పరిశీలించి, నూతనంగా నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే ఉన్న స్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని దగ్గరుండి పరిశీలించారు. అక్కడి విద్యార్థినీలతో కలిసి సహ పంక్తి భోజనం చేశారు. అనంతరం అక్కడి పనుల విషయాలను అడిగి తెలుసజుకున్నారు. వచ్చే నెల ఫిబ్రవరిలో మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా కన్వె న్షన్ సెంటర్‌ను ప్రారంభించనున్నామని ఆమె తెలి పారు. ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు బండారి మహేందర్‌రెడ్డి, రామాయంపేట మున్సిపల్‌చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ ఎంపిపి స్రవంతి సిద్దరామ్‌రెడ్డి, ఎంపిడివో ఉమాదేవితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



ధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులు

## 3న ఛలో కలెక్టరేట్

**చిన్నకోడూరు, జనవరి 30, ప్రభాతవార్త:** దళితబంధు పథకంలో ఇల్లు, భూమి లేని పేదలకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని టిఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చిన్నకోడూరులో సోమవారం టిఎస్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బబ్బురు కనకయ్య(ఏసు) ఆధ్వర్యంలో ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 3న జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించడం జరుగుతుందన్నారు. సామాజిక సంపదకు దూరమైన దళితులు ఆర్థిక రాజకీయ వివక్షను ఎదుర్కొంటున్నారని తెలిపారు. దళిత సంక్షేమానికి సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం బాగున్నా అమలు విషయంలో మాత్రం చీకటి కోణాలు కనిపిస్తున్నాయన్నారు. అలాగే ఫిబ్రవరి 14న హైదారాబాద్ ఇంద్రపార్కు వద్ద రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందితో మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని మాదిగ, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ప్రభుత్వం అమలుచేసే పథకాలు భూమి, ఇల్లు లేని పేదలకు చేరినప్పుడే పథకం ప్రయోజనం నెరవేరతుందన్నారు. దళితబంధు పథకంలో లబ్ధిదారులను కలెక్టర్, ఎంపిడిఓ సమక్షంలో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఎస్, ఎమ్మార్పీఎస్ ఎర్ర ఎల్లం, కట్కూరు పరుశరాములు, సిహెచ్ మల్లేశం, మొండయ్య, లింగం, రవి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎఐఎవైఎస్ మండల ఉపాధ్యక్షుడిగా బాబు



నియామకం పత్రాన్ని అందుకుంటున్న దృశ్యం

**బెజ్జంకి, జనవరి 30, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం మండల ఉపాధ్యక్షుడిగా తోటపల్లి గ్రామానికి చెందిన మాశం బాబు, మండల కార్యదర్శిగా మాతంగి రవిలను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు బోనగిరి శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈమేరకు ఇరువురికి నియామకం పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతకింది పర్శరాములు, మండల ప్రధాన కార్యదర్శి బోనగిరి శేషు, వార్డు సభ్యులు లింగాల శ్రీనివాస్, మామిండ్ల తిరుపతి, బుర్ర ప్రభాకర్, పైడి గణేష్, శేఖర్, కనగండ్ల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి హరికృష్ణ**



క్రికెట్ జట్టుకు క్రికెట్ కిట్టును అందిస్తున్న హరికృష్ణ

**చిన్నకోడూరు, జనవరి 30, ప్రభాతవార్త :** క్రీడలతో మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి ఎంతో దోహదం చేస్తాయని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామంలో సోమవారం రాజన్న సూపర్ కింగ్స్ టీంకు క్రికెట్ కిట్టును అందజేసి ఆయన మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో గెలుపు కోసం కృషి చేయాలన్నారు. యువతకు క్రీడలు ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు అనుపటి రాజు, సందిళ్ల కరుణాకర్, అసమ్మగారి నాగరాజు, పిట్ల నాగార్జున, నవీన్, పిల్లి సుమన్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీ, ప్రతాప్, అరవింద్, వైయు అంజి తదితరులు పాల్గొన్నారు.

### మన బస్తీ మన బడితో మారనున్న పాఠశాలల రూపురేఖలు

**సిద్దిపేట రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఇందిరానగర్‌లో సోమవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ వరల కవిత సురేష్, ఎఈ పంతం మహేష్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్‌లో మన బస్తీ మన బడి కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులను ఆయన పరిశీలించారు. మన బస్తీ మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయని కమిషనర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు.

### బిసి రిజర్వేషన్లు 52 శాతానికి పెంచాలని కోటి సంతకాల సేకరణ



సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జనవరి 30, ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్‌ను 52 శాతంకి పెంచాలని బీఎస్పీ పార్టీ బేగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి నరేష్ అధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బీసీ కుల గణనతో పాటు బీసీ రిజర్వేషన్ 27 శాతం నుంచి 52 శాతంకు పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నిషాని రాజమల్లు, మాతంగి తిరుపతి, లింగాల శ్రీనివాస్, రామచంద్రం, శ్రీనివాస్, భాస్కర్, నరేష్, మల్లేశం, కొమురయ్య, విఘ్నేష్, స్వామి పాల్గొన్నారు.

### కంటి వెలుగు కేంద్రాలను పరిశీలించిన మానిటరింగ్ ఆఫీసర్

**దుబ్బాక(అక్బర్‌పేట-భూంపల్లి), జనవరి 30, ప్రభాతవార్త:** అక్బర్‌పేట-భూంపల్లి మండలం చిట్టాపూర్, దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్, అకారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కేంద్రాలను కంటి వెలుగు మానిటరింగ్ అఫీసర్, జిల్లా బీసీ వెల్ఫేర్ అఫీసర్ జి.సరోజ సోమవారం పరిశీలించారు. కంటి పరీక్షలు జరుగుతున్నన తీరును అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పోతనక రాజయ్య, కార్యదర్శి శ్రీనివాస్, భూంపల్లి పిహెచ్‌సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకే నేరుగా సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

**కొహెడ, జనవరి 30, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి ఫలాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయని.. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని నారాయణపుర గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన ముదిరాజ్ సంఘ భవనం, రూ.12 లక్షలతో నిర్మించిన మహిళా సంఘం భవనం, రూ.16 లక్షలతో నిర్మించిన గొట్లమిట్ట గ్రామపంచాయతీ భవనాలను సోమవారం ప్రారంభించడంతో పాటు కొహెడలో రూ.22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక, ముదిరాజ్ సంఘభవనం, గుండారెడ్డిపల్లిలో మిషన్ భగీరథ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ అన్ని కుల సంఘాలకు భవనాలు నిర్మించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయడం జరిగిందాన్నరు. పల్లె ప్రకృతి వనం, హరితహారం కార్యక్రమం ద్వారా అడవుల విస్తీర్ణం పెంచమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో శారీరక దారుఢ్యం పెంచడానికి గ్రామీణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా తెలంగాణ అంతర్జాతీయ స్థాయిలో పేరు మార్మోగుతుందన్నారు. చివరి మజిలీ గౌరవార్థం వైకుంఠ దామాలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధియే ధ్యేయంగా బిఆర్‌ఎస్ సర్కారు పని చేస్తుందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తుందన్నారు. రైతులకు సాగు నీరు అందించడమే లక్ష్యంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ప్రభుత్వం వెయ్యి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి యేటా లక్షలాది రూపాయాలు ఖర్చు చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న బిఆర్‌ఎస్ సర్కారుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. అయాకార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, బిఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

# సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

### అరగంటలోనే ముగిసిన సమావేశం

**ములుగు, జనవరి 30 (ప్రభాతవార్త):** గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతోపాటు త్వరగా పూర్తిచేసి గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, జెడ్‌పిటిసి జయమ్మఅర్జున్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ములుగు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లావణ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఆయాశాఖల అధికారులు నివేదికలు చదవగా సర్పంచ్‌లు రాకపోవడంతో సమస్యలు చర్చించలేమని సభను అరగంటలోనే ముగించారు. అనంతరం సర్పంచ్‌లు వచ్చి సమావేశాన్ని అలాఎలా ముగిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను సమావేశంలో చర్చించే అంశాలపై సర్పంచ్‌లు అందరూ ఒక వద్ద సమావేశమై సర్వసభ్య సమావేశంలో చర్చించేందుకు వెళ్ళగా సభ నుంచి అధికారులు సమావేశం ముగించుకొని కిందికి రాకపోవడంతో సభపై సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గంగిశెట్టి గణేష్ మాట్లాడుతూ సర్పంచ్‌లు సభకు రాకముందే సభను ఎలా ముగిస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, మండల రైతు సమితి అధ్యక్షుడు సందుగారి నర్సింహారెడ్డి, ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపిటిసిలు కొన్యాల మమత, నవ్యశ్రీ, పోచమ్మ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి లావణ్య



గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తుస్తున్న దృశ్యం

### ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

**సిద్దిపేట రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ వర్ధతి వేడుకలను సోమవారం సిద్దిపేట కోమటిచెరువు ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్‌లో గల గాంధీ విగ్రహానికి ఫ్రెండ్లీ వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బొమ్మల యాదగిరి, ఉపాధ్యక్షులు పుల్లూరి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కుంబాల పద్మారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు బుర్ర చంద్రంగౌడ్, చుక్క చంద్రం, మెర్గు యాదగిరిగౌడ్, కొండం రాజ్‌కుమార్, పల్లె భాస్కర్‌గౌడ్, పల్లె బాలకిషన్‌గౌడ్, నర్సింహ్మారెడ్డి, బాపురావు, లక్ష్మీనారాయణగౌడ్, నర్సయ్య, అంజనేయులుగౌడ్, ప్రభాకరాచారి, సంపత్, వెంకట్, ఈశ్వర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

### పిల్లలే ఉపాధ్యాయులైన వేళ

**కొమురవెల్లి, జనవరి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రసులాబాద్ గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పచ్చిమడ్ల సా వ్మిగౌడ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహారించి తోటి విద్యార్థులకు చక్కటి విద్య బోధన చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు కష్టంతో కాకుండ ఇష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకుని తల్లిదండ్రులకు, గురువులకు గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. హెచ్ఎంగా ఎం.డి.సమ్రీన్, ఎంఈఓగా వై నిహాల్‌లు వ్యవహారించారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చింతల వైష్ణవి, మెరుగు మల్లికలు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం హరీష్, చైర్మన్ వై.సుదర్శన్, వైస్ చైర్మన్ భాగ్య బిక్షపతి, ఉపాధ్యాయులు అశోక్, ఎండి పర్వీన్ తదితరులు



స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులు



జాకీర్‌షరీఫ్‌కు నియామకపత్రం అందజేస్తున్న నర్సారెడ్డి, మాజహార్‌మాలిక్

### కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా జాకీర్‌షరీఫ్

**గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త):** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షునిగా గజ్వేల్ పట్టణానికి చెందిన జాకీర్‌షరీఫ్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మాజహార్‌మాలిక్‌లు నియమించారు. ఈ సందర్భంగా మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్‌షరీఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేస్తానని, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు చేస్తున్న వైఫల్యాలను ప్రజలకు చేరవేసేవిధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వంతో పోరాటం చేస్తానని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షునిగా తనను నియమించినందుకు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మాజహార్‌మాలిక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, తాడూరి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఇమామొద్దీన్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, మహిళా సెల్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, యూత్ కాంగ్రెస్ నాయకులు నేత నాగరాజు, కర్ణాకర్‌గౌడ్, టిల్లురెడ్డి, డాక్టర్ సూర్యవర్మ, అజ్జుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### వడ్డెర కులస్తులకు కెసిఆర్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

**-టిపిసిసి అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి**

**మెదక్, జనవరి 30 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమంలో భాగంగా వడ్డెర కులస్తులకు కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం ఏర్పడిన వెంటనే వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తానని హామీ ఇచ్చి ఎనిమిది ఏండ్లు అవుతున్నా ఆ కులస్తులను పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. వడ్డెర కులస్తులను బీసీ జాబితా నుండి తొలగించి ఎస్టీజాబితాలోకి చేర్చాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ శాసనసభా పక్షనేత భట్టి విక్రమార్కతో సిఎంని ప్రశ్నించేవిధంగా ప్రయత్నం చేస్తున్నామని హరివర్ధన్‌రెడ్డి అన్నారు. వడ్డెర కులస్తులు చేస్తున్న ఆందోళనకు తమ వంతు మద్ధతు ఉంటుందన్నారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డాక్టరేట్ అవార్డు గ్రహీత రొండ మల్లారెడ్డి కూడా ఉన్నారు.

# గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

**హుస్నాబాద్, జనవరి 30, ప్రభాతవార్త**

గాంధీజీ ఆశయ సాధనకోసం నేటి యువత కృషి చేయాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. సోమవారం గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవీందర్, కోమటి స్వర్ణలత, చిత్తారి పద్మ, భూక్య సరోజ, వాల సుప్రజ నవీన్‌రావు, పెరుక భాగ్యరెడ్డి, బొజ్జ హరీష్, మర్యాల రమేష్, దొడ్డి శ్రీనివాస్, వల్లపు రాజు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కమిషనర్ సు ంకె రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన చైర్‌పర్సన్...**

హుస్నాబాద్‌లోని 2వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో ఆమె మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవిరవీందర్, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



రెండవ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న

**జనవరి 30ని లౌకిక పరిరక్షణ దినంగా ప్రకటించాలి**

**-చాడ వెంకటరెడ్డి**

జనవరి 30వ తేదీని లౌకిక పరిరక్షణ దినంగా ప్రకటించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.

సోమవారం గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మగాంధీని చంపిన గాడ్సే విగ్రహాలను, గుడులను నిర్మిస్తామని మోడి తీసుకున్న నిర్ణయం పాశవికచర్య అని అభివర్ణించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు జనవరి 30ని లౌకిక పరిరక్షణ దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**రాయపోల్, జనవరి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఇటీవల అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న లాలు కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు బిజెపి మండల నాయకులు ప్రభాకర్‌రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం అంద చేశామన్నారు. పరామర్శించిన వారిలో బిజెపి మండల ఉపాధ్యాక్షులు క్రిష్ణాగౌడ్, బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్‌గౌడ్, నాయకులు హరికృష్ణ, భూత్ అధ్యక్షులు శేఖర్, సాయిగౌడ్, బాలరాజు, ప్రసాద్, నరసింగరావు, ప్రశాంత్, సత్యం ఉన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పిఎసిఎస్ చైర్మన్

**బెజ్జంకి, జనవరి 30, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన గజ్జెల రాజు8 తల్లి గజ్జెల లచ్చవ్వ ఇటీవల మరణించడంతో సోమవారం పిఎసిఎస్ చైర్మన్ తన్నీరు శరత్‌రావు బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అయన వెంట పిఎసిఎస్ వైస్ చైర్మన్ బండి రమేష్, డైరెక్టర్ దీటి బాల్‌నర్సు, నాయకలు మిట్టపల్లి చెన్నారెడ్డి, విక్రమ్‌రెడ్డి, నరేష్, అనిల్, రాజు తదితరులు ఉన్నారు.

### మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**అక్కన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం గుడాటిపల్లి గ్రామానికి చెందిన నోముల మల్లారెడ్డి ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు,వృక్షప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి ఆదేశాలమేరకు టీమ్ జేఎస్ఆర్ సభ్యులు సోమవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం అ ందజేశారు.

### రాష్ట్ర సేవారత్న అవార్డు ముదిరాజ్‌కు రావడం సంతోషం



మేకల కనకయ్యను సన్మానిస్తున్న ముదిరాజ్ నాయకులు

**మర్కుక్, జనవరి 30 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మేకల కనకయ్యముదిరాజ్‌కు ఇటీవల రాష్ట్ర సేవారత్న అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎర్రవల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కుంట సత్యం, ముదిరాజ్ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య నిరుపేద కుటుంబాల ఆడపడుచులకు పుస్తెమట్టెలు, మృతిచెందిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎర్రవల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు సిహెచ్.స్వామి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రిప్పల స్వామి, నాయకులు ఆంజనేయులు, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ

**దుబ్బాక, జనవరి 30, ప్రభాతవార్త :** దుబ్బాక మున్సిపల్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, ఎమ్మెల్యే రఘునందన్‌రావు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గన్నె వనితి భూమిరెడ్డి, జడ్పీటిసి కడతల రవీందర్‌రెడ్డి, ఎంపిపి కొత్త పుష్పలత, కమిషనర్ గణేష్‌రెడ్డి, తహశీల్దార్ సలీంమియా,అర్ఐ నరసింహారెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**తిమ్మాపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం**

దుబ్బాక మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, జడ్పీటిసి కడతల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ తీగల మంజుల బాల్ నర్సాగౌడ్, ఎంపిటిసి రామవరం మాధవిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉచిత కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కరశర్మ, తిమ్మాపూర్ పిహెచ్‌సి మెడికల్ అఫీసర్ భార్గవి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దేశానికి శాంతి మార్గాన్ని చూపిన మహనీయుడు మహాత్మగాంధీ

**-ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్**



గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఎంసి చైర్మన్ శ్రీనివాస్

**గజ్వేల్, జనవరి 30 (ప్రభాతవార్త):** దేశానికి శాంతి మార్గం చూపిన త్యాగశీలి మహాత్మగాంధీ అని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ కలలుగన్న రాష్ట్రంగా తెలంగాణను సిఎం కెసిఆర్ చేస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కార్యదర్శి జాన్‌వెస్లీ, ఏఎంసి డైరెక్టర్లు శీలసారం ప్రవీణ్, నాయకులు రమేష్‌గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్, బాబు, రాజు పాల్గొన్నారు.

### శివరాత్రికి ముస్తాబవుతున్న సంగమేశ్వర స్వామి ఆలయం

**వెల్దుర్తి, జనవరి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మాసాయిపేటలోని సంగమేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రికి ఘనంగా పూజలు నిర్వహించనున్నామని సర్పంచి మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కోటి బిల్వ పత్రార్చన కార్యక్రమం జరుప తలపెట్టడం జరిగిందన్నారు. ఈ విషయమై సోమవారం గోడ పత్రికను, క్యాలెండర్‌ను సంగమేశ్వర స్వామి సన్నిధిలో ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఆలయ ధర్మకర్త గంగమల్ల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, మాజీ ఉప సర్పంచి శ్రీకాంత్, హనుమాన్ భజన మండలి భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### చెరువులో పడి గీత కార్మికుడి మృతి

**నంగునూర్, జనవరి 30, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు చెరువులో పడి గీతాకార్మికుడు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని రాజగోపాల్‌పేట గ్రామంలో సోమవారం జరిగింది. గ్రామస్థులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజగోపాల్‌పేట గ్రామంలో తాళ్లపల్లి చంద్రంగౌడ్(42) రాత్రి నుంచి ఇంటికి రాకపోవడంతో భార్య పిల్లలు చుట్టు పక్కల వెతికారని తెలిపారు. సెల్‌ఫోన్ లోకేషన్ అధారంగా రాజగోపాల్‌పేట చెరువులో కనిపించడంతో చంంద్రం కోసం గాలింపు చేపట్టారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు కుటుంబ సభ్యులు అక్కడి చేరుకొని చెరువులో గాలించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాజగోపాల్‌పేట గౌడ సంఘం అధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 5వేల అర్థిక సహాయం అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు రాజగోపాల్‌పేట ఎస్ఐ మైపాల్‌రెడ్డి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

### అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**అక్కన్నపేట, జనవరి 30, ప్రభాతవార్త :** అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన అక్కన్నపేట మండలం గుబ్బడి గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్ఐ తాండ్ర వివేక్ కథనం ప్రకారం... గుబ్బడి గ్రామానికి చెందిన గీకురు రాజు(34) వ్యవసాయం చేసుకుంటూ జీవించేవాడని, మూడేళ్ల క్రితం ఇంటి నిర్మాణం కోసం రూ10లక్షల వరకు అప్పుచేసి చేసిన అప్పును ఎలా తీర్చాలని మనోవేదనకు గురై సోమవారం ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెల్లి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుని భార్య నిర మ్మల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సర్పంచ్‌ను దూషించిన వ్యక్తికి రిమాండ్

**ఝరాసంగం, జనవరి 30, ప్రభాతవార్త:** గ్రామ సర్పంచ్‌ను దూషించిన ఘటనపై ఓ వ్యక్తిని రిమాం డ్‌కు తరలించారు. ఎస్సై రాజేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిల్కేపల్లికి చెందిన బేగరి బిచ్చప్ప గత బుధ వారం రాత్రి 10.00 గంటల ప్రాంతంలో గ్రామ సర్పంచ్ పట్లోళ్ల ఇం ద్రమ్మ ఇంటికి వెళ్లి దూషించి, రాయితో కొట్టి చంపుతానని చెదిరించాడు. దీంతో సర్పంచ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బిచ్చప్పను సోమవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## బీరప్పస్వామి ఉత్సవాల్లో ఎమ్మెల్యే



బీరప్పస్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మానిక్‌రావు

**ఝరాసంగం, జనవరి 30, ప్రభాతవార్త:**
ఝరాసంఘం మండలంలోని ఎల్గోయిలో బీరప్పస్వామి జాతర ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్‌పాటిల్, న్యాలకల్ జెడ్పీటీసీ భాస్కర్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బొగ్గుల సంగమేశ్వర్, నర్సింహరెడ్డి, రైతు సమన్వయ అధ్యక్షుడు సుభాష్‌రావు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు జగదీశ్వర్, సర్పంచ్‌లు ఓం ప్ర కాష్, కృష్ణ,గబ్బిరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గౌసొద్దీన్, నా యకులు అజీమ్,సత్యంముదిరాజ్, నర్సింలు పాల్గొన్నారు.

## గాంధీజీకి ఘన నివాళులు



గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**సదాశివపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు మాట్లాడుతూ భారత స్వాతంత్ర సాధనలో విశేష కృషి చేసి విజయం వైపు స్వాతంత్ర ఉధ్యమాన్ని తీసుకెళ్ళిన మహోన్నతమైన వ్యక్తి శాంతిమూర్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీ స్వాతంత్రం సిద్ధించాక ఎలాంటి పదవులు ఆశించకుండా సాదాసీదా జీవితాన్ని గడిపినటు వంటి మహానీయుడు మహాత్మాగాంధీ శాంతియుత పోరా టానికి అడ్రస్ మహాత్మాగాంధీ ఇంతటి మహానీయుడు స్వాతంత్రం వచ్చన తరువాత కొద్ది రోజులకే మృతి చెందడం భారతదేశాన్ని శోకసముద్రంలో ముందించింది, దేశ స్వాతంత్రం కోసం అనేక మర్లు జైలు జీవితాన్ని గడిపి భయపడకుండా స్వాతంత్ర ఉధ్యమాన్ని ముందుకు నడిపి నటువంటి ధైర్యశాలి అన్నారు. పాఠశాల ప్రధానోపాద్యా యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించిన డిడబ్ల్యూఓ



రుస్తుంపేటలోని అంగన్‌వాడి కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న డిడబ్ల్యూఓ బ్రహ్మాజి తదితరులు

**నర్సాపూర్, జనవరి 30.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండల పరిదిలోని రుస్తుంపేట గ్రామంలోగల అంగన్‌వాడి కేంద్రాన్ని సోమవారం డిడబ్ల్యూఓ బ్రహ్మాజి అకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్బంగా ఈ కేంద్రంలోని న్యూట్రీ గార్డెన్ ను పరిశీలించారు. కేంద్రంలోని రికార్డులను కేంద్రంలో ఉన్న అన్ని కమాడిటీస్ ను చెక్ చేయడం జరిగింది ఎగ్స్ ను కూడ తీసి బరువును గమనించారు. అంతేగాక శ్యామ్ మరియు మ్యాన్ పిల్లల తల్లులకు ఇచ్చె ఆహారం గురించి వివరాలు అడిగి తెలసుకున్నారు.ఈ సందర్బంగా ఆమె తల్లుల, పిల్లల తీసుకునే ఆహారంపై అవగాహన కల్పించారు. ఈమేరకు అంగన్‌వాడి టీచర్ కు తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో డిడబ్ల్యు ఓ బ్రహ్మాజి తో పాటు సిడిపిఓ హేమాబార్గవి, సూపర్ వైజర్ సరళకుమారి, నారామణపూర్ సూపర్ వైజర్ సుల్తానా బేగం అంగన్‌వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## మా ప్లాట్లు కబ్జా కాకుండా కాపాడండి

**- మంత్రి అండ ఉందని చెప్పి బెదిరిస్తున్నారు**

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్లాట్ల యజమానులు**

**రామచంద్రాపురం, జనవరి 30, ప్రభాతవార్త:**
మంత్రి అండ ఉందని చెప్పి బెదిరిస్తూ కొందరు తమ ప్లాట్లను కబ్జా చేసేందుకు చూస్తున్నారని, గూండాలను పెట్టి తమ ప్లాట్లలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని రామంచద్రాపురం మండలం కొల్లూర్ లక్ష్మీపురం ప్లాట్ల యజమానులు తెలిపారు. లక్ష్మీపురం ప్లాట్ల యజమానులు తెలిపారు. లక్ష్మీపురం కాలనీ ప్లాట్ల వద్ద జేసీబీలతో చేస్తున్న పనులను వారు సోమవారం అడ్డుకున్నారు. అనంతరం ప్లాట్ ఓనర్లు రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సిఐ సంజయ్ కుమార్‌కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తయ్య, నర్సింహమూర్తి, సుబ్రహ్మణ్యం, మల్లేశ్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కొల్లూర్‌లోని సర్వే నెంబర్లు 172 నుండి 190 వరకు ఉన్న లక్ష్మీపురం లే అవుట్‌లో 1984 లో తాము ప్లాట్లను కొన్నామని తెలిపారు. దాదాపు 1500 మంది పేదలు పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు కొనుగోలు చేశామని, నేడు భూములు ధరలు పెరగడంతో తమ ప్లాట్లను కబ్జాచేసేం దుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తప్పుడు పత్రాలు చూపిస్తూ పేదలు, వృద్దుల ప్లాట్లను కాజేసేందుకు కుట్రలు చేస్తున్నారి ఆవేధన వ్యక్తం చేశారు. గతంలో తమ ప్లాట్ల చుట్టూ వేసిన ఫెన్సింగ్‌ను సైతం రాత్రికి రాత్రి తొలగించారని చెప్పారు. తమ ప్లాట్లను ఆక్రమిం చుకునేం దుకు చూస్తున్న బడా బాబులపై చర్యలు తీసుకొని, తమకు న్యాయం చేయాలని ప్లాట్ల యజమానులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.



బాలికల కొరకు రేకులతో ఏర్పాటు చేసిన తాత్కాలిక షెడ్



పునాదులు దాటని, బాలికల బాత్రూమ్ పనులు

# ప్రభుత్వ బాలికల పాఠశాలలో సమస్యలు

## విద్యార్థినులకు బాత్రూమ్‌లు కరువు, బహిరంగ ప్రదేశాలకు వెళ్తున్న వైనం

**హత్నూర జనవరి 30,ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన హత్నూరలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల సమస్యలు పట్టించుకునే వారు కరువయ్యారని విద్యార్థుల తల్లి, తండ్రులు ఆరోపిస్తున్నారు. తరగతి గదుల సమస్యతో పాటు, బాత్రూమ్ సమస్య గురించి నెలల తరబడి సంబందిత అధికారులకు వివరించినా, తమ ఆవేదన ఆరణ్య రోదనగానే మిగిలిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 270 మంది విద్యార్థినిలు చదువుకుంటున్నారు. వీరికి బాత్రూమ్‌లు లేకపోవడంతో, పాఠశాలకు సమీపంలోని బహిరంగ ప్రదేశంలోకి వెళ్ళాల్సి వస్తోందని వారు ఆరోపిస్తున్నారు.పాఠశాల ముందుగల ప్రధానరహదారిని దాటి వెళ్ళాల్సి వస్తోందని వారు అందోళన వ్యక్తం చేస్తూన్నారు. బాత్రూమ్‌ల సమస్య గురించి, అధికారులకు వివరించి, నెలల గడుస్తున్న ,బాత్రూమ్‌లను సమకూర్చ లేకపోతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటి వరకు బాలికలకు తోడుగా వెళ్ళడానికి ఒక ఆయాను ఏర్పాటు చేసుకున్నారని, ప్రస్తుతం ఆఆయా కూడ పని మానేసుకుందని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు వారి సోంత దబ్బులతో ఆయాకు వేతనం ఇచ్చేవారని అన్నారు.పాఠశాలకు ప్రభుత్వ మన ఊరు, మన బడి ద్వార 80లక్షలతో భవనాలు నిర్మిస్తున్నారని కాని, బాలికలకు బాత్రూమ్‌లు నిర్మించడం లేదని అన్నారు. అధికారులకు పలుమార్లు విన్నవించగా, పాతరేకులతో తాత్కలిక, శెడ్డు ఏర్పాటు చేశారని, అది సౌకర్యంగా లేకపోవడంతో బాలకలు అందులోని వెళ్ళడానికి, అసక్తి చూపడంలేదని పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు తెలిపారు. బాలికల బాత్రూమ్‌ల నిర్మాణం కోరకు పిల్లర్ గుంతలు తీశారని, పనులు మాత్రం ముందుకు సాగడంలేదని విధ్యార్థినిల తల్లి,తండ్రులు ఆరోపిస్తున్నారు.ప్రతిరోజు 270 మంది, విధ్యార్థినిలు రోడ్డు దాటిపోతున్నప్పటికి వాహనాలతో ప్రమాదం పోంచి ఉన్న విషయం అధికారులందరికి తెలిసినా పట్టించుకోకపోవడం బాలికల విద్యపై, అధికారులకు ఉన్న శ్రద్ధ ఏపాటిదో తెలుస్తోందని విధ్యార్థుల తలి,తండ్రులు ఆరోపిస్తున్నారు. ఈవిషయమై పిఆర్ డిఇ సురేష్‌ను వివరణ కోరగా హత్నూర బాలికల, పాఠశాలకు ఈజిఎస్‌లో ప్రహరిగోడ, బాత్రూమ్‌లు మంజూరయ్యాయని అన్నారు. పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్‌కు అప్పగించామని త్వరలోనే పనులు చేపడతామని డిఇ బదులిచ్చారు.

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజేశ్వరి**

**సదాశివపేట, జనవరి 30, ప్రభాతవార్త:**
క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజేశ్వరి అన్నారు. ప్రధానమంత్రి టీబి ముక్త్‌భాతర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఉపవైద్యాధికారి కార్యాలయంలో జిల్లా వీరశైవ సమాజం వర్కింగ్ ప్రెసిడెంట్, సూర్యోదయ డెవలపర్స్ మెనేజింగ్ డైరెక్టర్ అప్పపల్లి నర్సిములు గాంధీ వర్ధంతి సందర్భంగా ఐదుగురు టీబీ వ్యాధిగ్రస్తులకు దత్తత తీసుకుని ఆరు మాసాల పాటు పోషకాహారం అందిస్తారని తెలిపారు. నర్సిములు చేతుల మీదుగా టిబి గ్రస్తులకు పోషకాహారం కిట్లులకు అందించినట్లు డాక్టర్ రాజేశ్వరి తెలిపారు. అనంతరం అరుణ మాట్లాడుతూ రెండు వారాల పాటు దగ్గుతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. దేశ వ్యాప్తంగా క్షయవ్యాధిని 2025 నాటికి పూర్తిగా నిర్మూలించయాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తుల దత్తతకు జిల్లా లో దాతలు ముందుకు వచ్చి ఎవరినైన కనీసం ఒక్క టీబి వ్యాధిగ్రస్తున్ని దత్తత తీసుకోవాలని సూచించారు. జిల్లా పోగాకు నియంత్రణ విభాగం సూపర్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఉష, సిహెచ్ఓ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



క్షయవ్యాధి గ్రస్తులకు పోషకాహారం కిట్లులకు అందిస్తున్న దృశ్యం



జిల్లా కలెక్టర్ ఎ శరత్ అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లతో కలిసి ఫిర్యాదులను స్వీకరిస్తున్న దృశ్యం

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి (88) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఎ శరత్ అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న ఆర్జీలను వేగవంతంగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టంర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఆయా ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఇచ్చి, ఆయా శాఖల అధికారులు అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా, తమ పరిధిలో పరిష్కరించ గలిగినవి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానట్లయితే అందుకు కారణం సంబంధిత ఆర్జీదారులకు స్పష్టంగా వివరించాలని అధికారులకు సూచించారు. భూ సమస్యల పరిష్కారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరీ, ఆసరా పింఛ్లను, స్వయం ఉపాధి కల్పనకు రుణం మంజూరీ, ఉపాధి చూపాలని పిడుగు పాటుకు మరణించిన మేకలను నష్ట పరిహారం ఇప్పించాలని, ఫ్రీడం ఫైటర్ కేటగిరిలో ఇస్తున్న ఫించన్ ఆగిపోయిందని, తిరిగి పునరుద్ధించాలని, తదితరాలపై అర్జీదారులు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారుల, కలెక్టరేట్ ఏఓ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల గురించి నిరీక్షిస్తున్న విద్యార్థులు

## ప్రభుత్వ పాఠశాలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

**విద్యార్థులే ప్రార్థన జరుపుకున్న వైనం**

**హత్నూర జనవరి 30,ప్రభాతవార్త:**
ఉపాద్యాయులు సమయ పాలన పాటించకపోవడంతో విధ్యార్థులే ప్రార్థన చేసుకోవాల్సి వస్తోందని హత్నూర మండలం నవాబుపేట గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయురాళ్ళు ఉన్నారని, అందులో ఒకరు సెలవులో ఉండగా ఇద్దరు సమయపాలన పాటించడంలేదని అన్నారు. ఉదయం 9గంటలకు రావల్సి ఉపాధ్యాయురాళ్ళు ఇద్దరు రాకపోవడంతో విధ్యార్థులే ప్రార్థన జరుపుకున్నారని గ్రామస్థులు తెలిపారు. ప్రార్థన జరుపుకున్నప్పటికి ఉపాధ్యాయురాళ్ళు రాకపోవడంతో వారి గురించి నిరిక్షించాల్సి వచ్చిందని వారు తెలిపారు. సమయపాలన పాటించకపోవడం తరచుగా జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయురాళ్ళు సమయపాలన పాటించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని నవాబుపేట గ్రామస్థులు తెలిపారు. ఈవిషయమై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణశ్రీని వివరణ కోరగా తన ద్విచక్ర వాహనం చెడిపోవడంవల్ల అలస్యం అయిందని అన్నారు.

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి సన్మానం

**కొల్చారం, జనవరి30 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో సోమవారం కంటి వెలుగు శిబిరం ప్రారంభోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని స్థానిక సర్పంచి కన్నారం రమేష్, బీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, పంచాయితీ కార్యదర్శి నగేష్, మాజీ సర్పంచి వెంకటేశంగుప్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అమ్మద్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్ గుప్త, బీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షులు సంతోష్‌రావు, సర్పంచి కన్నారం రమేష్, వై. మాందాపూర్ సర్పంచి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెరోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి, రంగంపేట సొసైటీ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ యాబన్నగారి మల్లారెడ్డి, ఎంపీటీసీ ఆరుట్ల ఎల్లయ్య, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం దేవ సుశిల్వ, రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హర్షిత, సూపరింటిండెంట్ సుదర్శన్, మాజీ సర్పంచి వెంకటేశం, పంచాయితీ కార్యదర్శి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గడిపెద్దాపూర్‌లో కంటి వెలుగు కార్యక్రమంలో కళ్లజోళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

## తెలంగాణ వచ్చిన తరువాతనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు

**అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

**అల్లాదుర్గం, జనవరి 30, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో తెలంగాణ వచ్చిన తరువాతనే అతి స్వల్ప వ్యవధిలో సిఎం కెసిఆర్ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేసి అద్బుతవిజయాలు సాధించామని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సోమవారం నాడు అల్లాదుర్గం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. అల్లాదుర్గంలో పిఎసిఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) నూతన భవనంకోసం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం అల్లాదుర్గం తాహసిల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా నిరంతరం కృషిచేస్తున్నారని, పార్టీలకు అతీతంగా ఎక్కడ కూడా అక్రమాలకు చోటు లేకుండా లబ్ధిదారులకు నేరుగా ప్రతి పథకం ఫలాలను అందించే విధంగా ఆలోచించి ఆచరణలో చూపిస్తున్న ఏకైక సిఎం కెసిఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఏదైన పథకాలు ప్రవేశపెడితే అవి అర్హులైన వారికి నేరుగా అందేవికావని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హయంలో మధ్య వర్తిత్వం, దళారులు లేకుండా నేరుగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆడ పిల్లల పెళ్లిలు అంటే ఆందోళన చెందే తల్లిదండ్రులకు ఎంతో భరోసాన్ని ఇచ్చిన పథకం కళ్యాణలక్ష్మి అని అన్నారు. అనంతరం అల్లాదుర్గం ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి, టెలికమ్ అడ్వైజర్ డి కాశీనాథ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నర్సింలు లు మాట్లాడుతూ కంటి వెలుగుతో ఆంధ్వత్వాన్ని నివారిద్దామని, కంటి చూపుతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగ ప్రవేశపెట్టిన ఈ కంటి వెలుగు పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ తులసీరామ్, పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు అంజి యాదవ్, నాయకులు గడిపెద్దాపూర్ దుర్గారెడ్డి, వరప్రసాద్, బచ్చు రమేష్, చెన్నప్ప, రంజీత్, శివరాం, ఎం బేతయ్య, ముప్పారం నవీన్‌రెడ్డి, రాజు, కిషన్ గౌడ్, మండలంలోని వివిధ గ్రామాల సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిద గ్రామాల నుండి వచ్చిన నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్య సాధనతోనే విజయం

**జూనియర్ సివిల్ జడ్జి అనిత**



బిసి హాస్టల్‌ను తనిఖీ చేసి విద్యార్థినుతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి అనిత

**నర్సాపూర్, జనవరి 30.ప్రభాతవార్త:**
విధ్యార్థులు గొప్పగొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని అంకిత బావంతో లక్ష్య సాధనతో చదివి విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని నర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి కె. అనిత పేర్కొన్నారు. సోమవారం మండల్‌లీగల్ సర్వీసెస్ కమిటీ నర్సాపూర్ అధ్వర్యంలో నర్సాపూర్‌లోని వెనకబడిన బడిన తరగతుల వసతి గృహాన్ని జూనియర్ సివిల్‌జడ్జి న్యాయమూర్తి , మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ అనిత అకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ ను తనిఖీ చేసి వంట గదని పరిశీలించారు. పిల్లలకు ఎటువంటి ఆహారాన్ని పెడుతున్నారని హాస్టల్ వార్డెన్ గాయిత్రి ని వంట మనుషులను అడిగి తెలసుకున్నారు .ఈ హాస్టల్‌లో ఎటువంటి సమస్యలున్నాయని విధ్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ గాయిత్రి మాట్లాడుతూ హాస్థల్ ముందు మురికి కాలువ ఉన్నందున పిల్లలకు దర్వాసన వస్తుతందని వెంటను పరిశుబ్రం చేయించాలని కోరారు. ఈ సందర్బంగా జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి అనిత మాట్లాడుతూ చదువుపై శ్రద్ధ వహిస్తూ వివిద చట్టాలపైన.సైబర్ నేరాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. విధ్యార్థులకు ఏదైనా అసంఘటిత సమస్యలు తలెత్తినప్పుడు స్వీయ రక్షణ కోసం 100 నెంబర్‌కు కాల్ గాని, పోలీసులకు గాని మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విధ్యార్థుల యొక్క బాగోగులను హాస్టల్ వార్డెన్ పర్యవేక్షణ చేస్తు చూసుకోవల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. ఇందులో బాగంగా ఎస్ఐ గంగరాజు సైబర్ నేరాల పై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలోలీగల్ సర్వీసెస్ ప్యానల్ న్యాయవాది స్వరూపరాణి, ఎస్ఐ గంగరాజు, ఏఎస్ఐ జైపాల్‌రెడ్డి,హాస్టల్ వార్డెన్ గాయిత్రి, పోలీస్ సిబ్బంది,హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు దేశానికే ఆదర్శం

**జెడ్పీటీసీ రమేష్‌గౌడ్**

**వెల్దుర్తి, జనవరి30 ప్రభాతవార్త:**
కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని జెడ్పీటీసీ రమేష్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని బస్వాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు.ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణాగౌడ్, డాక్టర్ శిరీష, స్థానిక సర్పంచి మల్లేశం, వైద్య సిబ్బంది ప్రదీప్, గ్రామ స్థులు పాల్గొన్నారు.

**అసాధారణ పనివేళలతో డయాబెటిస్ వృద్ధి అయ్యేముప్పు**

అసాధారణ పనివేళలు, క్రమబద్ధంగా ఉండని సిఫ్టల సంస్కృతి (షిఫ్టు రోటేషన్ కావడం, పొడిగించబడే నైట్ సిఫ్టలు) సిబ్బందిలో మధుమేయం వృద్ధి ఆయ్యే ముప్పు అవకాశాలను అధికం చేస్తుంది. ఈ సందర్భంగా నేషనల్ ఆర్ఎస్ఎస్ డీఐ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డా.రమేశ్ సహాయ్ మాట్లాడుతూ షిఫ్ట్ వర్క్ అనేది మధుమేహానికి సంబంధించి ఆహారం సరిగా తీసుకోకపోవడం శారీరక కార్యకలాపాలు అంతగా లేకపోవడం వంటి ఇతర ముప్పు కారకాలతో కూడి ముడిపడి ఉంటుందన్నారు.